మాజీ మంత్రి ఎర్రబెల్లితో బీఆర్ఎస్ పెద్దవంగర మండల నాయకులు

ఎర్రబెల్లిని కలిసిన నాయకులు

తొర్రూరు, జూన్ 23 : పలువురు బీఆర్ఎస్ నాయకులు సోమవారం పాలకుర్తిలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్యశర్మ, సీనియర్ నాయకులు దామోదర్‌రెడ్డి, అనపురం రవి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు భిక్షపతి, రాంపాక నారాయణ, మందపురి సతీశ, మహేశ్‌రెడ్డి, వీరభద్రయ్య, ఎర్రసాని సమ్మయ్య తదితరులు ఎర్రబెల్లిని కలిసిన వారిలో ఉన్నారు.

కలెక్టరేట్‌లో నిరసన తెలుపుతున్న పెన్షనర్లు

పెన్షనర్లపై కేంద్ర ప్రభుత్వం కక్ష

కలెక్టరేట్‌లో రిటైర్డ్ పెన్షనర్ల నిరసన

మహబూబాబాద్, జూన్ 23 (నమస్తే తెలంగాణ): కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లపై కక్షగట్టిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయ్‌మెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎం నాగయ్య ఆరోపించారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెన్షనర్లకు నష్టం కలిగించే చట్టాన్ని కేంద్రం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సోమయ్య, మోహన్‌రావు, నారాయణ, వెంకట్రాంనర్సయ్య పాల్గొన్నారు.

'ప్రైవేట్ బడిలో చేర్పించొద్దు'

మహబూబాబాద్ రూరల్, జూన్ 23 : మన ఊరి పిల్లలను ప్రైవేట్ బడిలో చేర్పించొద్దని పర్వతగిరి గ్రామస్తులు చల్ల వెంకన్న, అశోక్, నవీన్, సలీం, సాయి గ్రామస్తులను కోరారు. ఈ మేరకు సోమవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛందంగా స్థానిక ఉపాధ్యాయులతో కలిసి గ్రామస్తులు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పాఠశాలపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో ఎన్నోఏండ్ల నుంచి ఉన్న ప్రభుత్వ బడి అడ్మిషన్లు లేక మూసివేత దశకు చేరిందని, మన గ్రామంలోని పాఠశాలను మనమే రక్షించుకోవాలని సూచించారు. ఎవరూ తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపొద్దని, గ్రామంలోని ప్రభుత్వ బడిలో చేర్పించాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులను చైతన్యవంతం చేశారు. గ్రామానికి వచ్చిన ప్రైవేట్ స్కూల్ బస్సును అడ్డుకొని, ఆ పాఠశాలకు వెళ్తున్న మునీందర్ కూతురు రిక్తికను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినట్లు తెలిపారు. గ్రామంలోని ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం మందుల శ్రీరాములు, ఉపాధ్యాయులు గీత, రామాచారి, హరి, రాధిక, గ్రామస్తులు నరేశ్, రాజు, రామన్న పాల్గొన్నారు.

వితంతువుల దినోత్సవ ర్యాలీ

దంతాలపల్లి, జూన్ 23: అంతర్జాతీయ వితంతువుల దినోత్సవాన్ని సోమవారం బాల వికాస ఆధ్వర్యంలో నిర్వహించారు. సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ చేపట్టారు. అనంతరం సంస్థ కో ఆర్డినేటర్లు కందునూరి సుకన్య, మార్గం శోభ మాట్లాడుతూ వితంతువులపై వివక్ష చూపొద్దని, తోటి మహిళలతో సమానంగా గౌరవించాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

రిటెయినింగ్ వాల్ గండి పూడ్చండి

బయ్యారం, జూన్ 23 : తన పొలం పక్కన ఉన్న చెక్ డ్యాం రిటెయినింగ్ వాల్ గండిని పూడ్చాలని ఓ గిరిజన రైతు అధికారులను వేడుకున్నాడు. మండలంలోని నామాలపాడు సమీపంలో జిన్నాల ఒర్రె సమీపంలో కొత్తపేటకు చెందిన భూక్యా బాలకిషన్‌కు 5 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నది. గతేడాది రూ.4.4కోట్లతో జిన్నాలవాగుపై చెక్ డ్యాం నిర్మించారు. పనుల సమయంలో రిటర్నింగ్ వాల్‌కు ఓ చోట గండిపెట్టి అటూ, ఇటూ రాకపోకలు సాగించారు. అయితే, నిర్మాణం పూర్తయినా ఇప్పటివరకు గండిని పూడ్చ లేదని, వాన పడితే వాగు పొంగి పొలంలోకి నీరు చేరి పంట నష్టపోయే ప్రమాదం ఉందని రైతు ఆవేదన చెందుతున్నాడు. పలుమార్లు ఇరిగేషన్ అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదన్నారు. గతేడాది పొలం కొట్టుకుపోతే లక్షలు ఖర్చు పెట్టి బాగు చేసుకున్నట్లు తెలిపారు. అధికారులు వెంటనే గండి పూడ్చాలని కోరారు. ఈ విషయంపై ఇరిగేషన్ ఏఈ వేణును వివరణ కోరగా కాంట్రాక్టర్‌కు చెప్పి గండి పూడ్చివేయిస్తామని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BUSINESS OFFER
★Need Monthly Returns? Get your Own International Capital Market Trading Account. Profit Sharing/Fixed Returns, Safe & Secure. 6301859174.
NT-325295

VEHICLES FOR SALE
★AP24TA 3762 - YAKAIAH TAL-LAPELLY -EICHER 11.10 FBT 2011. AUCTION DATE: 28-06.2025, VENUE: Shriram Automall India Ltd, Bollikunta, Warangal. Cont: Shriram Finance Limited, H.No. 6-2-7/35-B, 3rd Floor, Hyderabad Road, Jangaon. Cell - 9985217519.
NTW-15658

CHANGE OF NAME
★I, SADIQUA PARVEEN (Old Name) H.No. 14-3-23, Panjetan Street, Mandi Bazar Warangal Dist. T.G. I have changed My name from SADIQUA PARVEEN to SADEQUA PARVEEN (New Name) D/o MOHAMMED ABDUL QUADAR for all future purposes.
NTW-6718

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777561
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

కుమ్మరికుంట్ల గ్రామ శివారు పాలేరు వాగు వద్ద పొలంలో వంగిన విద్యుత్ స్తంభం

వేములపల్లి శివారు వ్యవసాయ పొలంలో విద్యుత్ స్తంభం పడిపోవడంతో తాటిచెట్టుకు కట్టిన విద్యుత్ తీగలు

వేలాడుతున్న తీగలు

- పంట పొలాల్లో పొంచి ఉన్న ప్రమాదం
- ఒక పక్కకు ఒరిగిన విద్యుత్ స్తంభాలు,
- చేతికందే ఎత్తులో, చెట్ల కొమ్మలు అల్లుకొన్న కరెంటు తీగలు
- బిక్కుబిక్కుమంటున్న రైతులు

దంతాలపల్లి, జూన్ 23 : పంట పొలాల్లో ఒకవైపు ఒరిగిన విద్యుత్ స్తంభాలు, చేతికందే ఎత్తులో వేలాడుతున్న కరెంట్ తీగలు, తీగలను అల్లుకున్న చెట్లకొమ్మలతో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. వ్యవసాయ సీజన్ ప్రారంభమవడంతో నిత్యం రైతులు పంట పొలాలు, చేన్ల వద్దకు వెళ్తుంటారు. ఈ క్రమంలో ఒరిగిన విద్యుత్ స్తంభాలు, వేలాడుతున్న తీగలతో జరగరానిదేమైనా జరిగితే తమ పరిస్థితి ఏంటని పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు. దంతాలపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో రోడ్లకిరువైపులా, వీధుల్లో, పొలాల వెంబడి ఉన్న 11 కేవీ, 33 కేవీ, సోలార్ విద్యుత్ స్తంభాలు పూర్తిగా ఒక పక్కకు ఒరిగి కింద పడిపోవడానికి సిద్ధంగా ఉన్నాయి. వీటితో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానిక రైతులు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. కుమ్మరికుంట్ల శివారు పాలేరు వాగు వద్ద విద్యుత్ స్తంభం ఒరిగి ప్రమాదకరంగా మారింది. వేములపల్లి శివారులో విద్యుత్ స్తంభాలు పడిపోవడంతో ఎల్‌టీ లైన్ తీగలను రైతులు తాటిచెట్టుకు కట్టారు. గున్నెపల్లి శివారులోని వ్యవసాయ పొలాల్లో విద్యుత్ స్తంభాలు పక్కకు ఒరిగాయి. కుమ్మరికుంట్ల గ్రామం ఎస్సీ కాలనీ సమీపంలో కరెంటు తీగలు చేతికందే ఎత్తులో వేలాడుతున్నాయి. వీటితో వానకాలంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయపడుతున్నారు. గ్రామాలు, వ్యవసాయ పొలాల్లో చేతికందే ఎత్తులో తీగలు వేలాడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో రైతులే కర్రలను కరెంటు తీగలకు సపోర్ట్‌గా పెట్టారు. ఒరిగిన విద్యుత్ స్తంభాలు, వేలాడుతున్న, చెట్లు కొమ్మలు అల్లుకున్న కరెంటు తీగలను సరిచేయాలని అధికారులను వేడుకున్నా స్పందించడం లేదని స్థానిక రైతులు ఆరోపించారు. వానకాలం దృష్ట్యా అధికారులు స్పందించి విద్యుత్ తీగలు, స్తంభాలను సరి చేయాలని కోరుతున్నారు.

హైదరాబాద్ సచివాలయం ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు

పట్టాలు ఇవ్వాలని రైతుల ఆందోళన

కేసముద్రం, జూన్ 23: పట్టాలు ఇవ్వాలని కోరుతూ కేసముద్రం మండలం నారాయణపురం గ్రామ రైతులు సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 60 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములకు కొత్త పాస్ పుస్తకాలు రాకపోవడంతో ప్రభుత్వ పథకాలకు దూరమయ్యామన్నారు. రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు అందక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు. 1823 ఎకరాల భూములకు పట్టాలు రావాల్సిఉండగా, గత ప్రభుత్వం ఎంజాయ్‌మెంట్ సర్వే చేసి 613ఎకరాలకు పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి భూ భారతి చట్టం ద్వారా సమస్యలు పరిష్కరిస్తామని చెప్పినా అమలు కావడం లేదన్నారు. అధికారులు హడావుడిగా సర్వే చేసినా పట్టాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మిగిలిన రైతుల కు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రవి, మాజీ సర్పంచ్ లక్ష్మీపతి, శంకర్, వెంకట్‌రెడ్డి, వీరన్న, లచ్చు, సంపత్‌రెడ్డి, శ్రీనివాస్ ఉన్నారు.

గ్రామపాలనను గాలికొదిలిన కాంగ్రెస్

మండల అధ్యక్షుడు తాత గణేశ్, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జీపీల ఎదుట నిరసన

బయ్యారం జూన్ 23: గ్రామ పాలనను కాంగ్రెస్ సర్కార్ గాలికొదిలిందని మండల అధ్యక్షుడు తాత గణేశ్, సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు సోమవారం అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, జీపీల్లో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండలంలోని 29 గ్రామ పంచాయతీల ఎదుట నిరసన చేపట్టి, సెక్రటరీలకు వినతి పత్రాలు అందజేశారు. కొత్తపేట, గౌరారం గ్రామాల్లో వారు పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో అర్హత కలిగిన ప్రతి పేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలన్నారు. గ్రామ పంచాయతీలకు నిధులివ్వకపోవడంతో గ్రామాల్లో ఎక్కడి చెత్త అక్కడే నిలిచి పోయి అపరిశుభ్రంగా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా పంచాయతీల్లో సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. డ్రైనేజీల్లో చెత్తాచెదారం తొలగించాలని, తాగునీటి బావులు, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో తక్షణమే బ్లీచింగ్ చేయించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎనుగుల ఐలయ్య, వెంకన్న, లక్ష్మణ్‌నాయక్, శ్రీనునాయక్, దేవోజీ, వీరన్ననాయక్, రాజేశ్, శరత్, శోభన్‌నాయక్, కోటి, కొండల్, వీరాబాబు, సందీప్ పాల్గొన్నారు.

జగ్గుతండాలో సెక్రటరీకి వినతి పత్రం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చేయని తప్పుకు మేమెలా బాధ్యులం?

డ్వాక్రా సంఘం మహిళల ఆవేదన, గంధంపల్లి బ్యాంకు ఎదుట నిరసన

బయ్యారం, జూన్ 23 : 'చేయని తప్పుకు మేమెలా బాధ్యులం.., మమ్ముల్ని ఎందుకు బలి చేస్తున్నారు' అంటూ మండలంలోని గంధంపల్లి ఎస్‌బీఐ బ్యాంక్ ఎదుట సోమవారం కోటగడ్డ, గంధంపల్లి గ్రామాలకు చెందిన కొందరు డ్వాక్రా మహిళలు నిరసన వ్యక్తం చేశారు. మహిళల కథనం ప్రకారం.. గంధంపల్లి ఎస్‌బీఐ బ్యాంక్‌లో 2017లో అప్పటి బ్యాంకు మేనేజర్ కోటగడ్డ, గంధంపల్లి, కొత్తపేట, సంత్రాలపోడ్‌కు చెందిన డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు తెలియకుండా ఆయా గ్రూపుల పేర్ల మీద లోన్ తీసుకున్నాడు. అనంతరం అవకతవకల విషయం బయటిరావడంతో శాఖాపరంగా చర్యలు తీసుకున్నారు. ఇంకా విచారణ కొనసాగుతున్నది. అయితే, సంబంధిత గ్రూప్‌ల పేరుమీద అప్పు పెండింగ్ ఉండడంతో కొత్త లోన్ ఇచ్చేందుకు రెండు సంవత్సరాలుగా బ్యాంకు అధికారులు నిరాకరిస్తున్నారు. దీంతో విసుగు చెందిన డ్వాక్రా మహిళలు సోమవారం బ్యాంక్ గేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. తప్పు ఒకరు చేస్తే మ్ముల్ని ఎందుకు బలి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లోన్లు ఇవ్వకపోవడంతో ఇబ్బందిపడుతున్నామని వాపోయారు. అనంతరం అక్కడికి చేరుకున్న ఎస్సై తిరుపతి బ్యాంక్ మేనేజర్ రవికుమార్, మహిళల వద్ద వివరాలు సేకరించారు.. సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో మహిళలు నిరసన విరమించారు.

మహిళలతో మాట్లాడుతున్న ఎస్సై తిరుపతి

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

మహబూబాబాద్ రూరల్, జూన్ 23 : రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన ఘటన సోమవారం పట్టణంలో జరిగింది. టౌన్ సీఐ కథనం ప్రకారం.. పట్టణంలో ఏఈవోగా విధులు నిర్వర్తిస్తున్న పూజిత అనంతారం గ్రామం నుంచి బైక్‌పై వస్తుండగా, ఇల్లందు బైపాస్ రోడ్డులో కారు ఢీ కొట్టింది. పూజితకు తీవ్ర గాయాలయ్యాయి. కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

తొర్రూరు పట్టణంలో పీఏసీఎస్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

పీఏసీఎస్ ఎదుట రైతుల ధర్నా

ధాన్యం డబ్బులు చెల్లించాలని డిమాండ్

తొర్రూరు, జూన్ 23 : ధాన్యం డబ్బులు చెల్లించాలని పలువురు రైతులు సోమవారం తొర్రూరు పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎదుట నిరసనకు చేపట్టారు. ధాన్యం కాంటాలు వేసి 50 రోజులు గడుస్తున్నా తమ ఖాతాల్లో రూపాయి కూడా జమ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. ఎంతో శ్రమించి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుంటే ఇప్పటివరకు డబ్బులు జమ కాలేదన్నారు. లారీలో 800 బస్తాలు లోడ్ చేయగా, అందులో 38 బస్తాలను అక్రమంగా కట్ చేశారని మండిపడ్డారు. ధాన్యం రవాణాకు సంబంధించిన ట్రక్ షీట్లు కూడా ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు ధాన్యం డబ్బులు చెల్లించాలని కోరారు. బస్తాల కటింగ్‌పై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాండ్ల రామ్మోహన్‌రెడ్డి, గజ్జి యాకన్న, ధర్మారపు ఉప్పలయ్య, ఎద్దు మల్లయ్య, చింతకుంట్ల రవి, చింతకుంట్ల లక్ష్మణ్, ధర్మారపు నిశాంక్, గద్దల పద్మ, జిగిచెర్ల సతీశ్ పాల్గొన్నారు.

స్థలం కేటాయించాలని గ్రీవెన్స్‌లో వినతి

చిన్నగూడూరు, జూన్ 23 : కమ్యూనిటీహాల్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని ఉగ్గంపల్లికి చెందిన లంబాడా తండాల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు డీఎస్ వెంకన్న గ్రామస్తులతో కలిసి సోమవారం గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంతు సేవాలాల్ ఆలయం పక్కనే ఉన్న 108 సర్వేనంబర్‌లోని 36 గుంటల ప్రభుత్వ భూమిని కమ్యూనిటీహాల్‌కు కేటాయించాలన్నారు. గతంలో తహసీల్దార్‌కు కూడా వినతిపత్రం అందించినట్లు తెలిపారు. జిల్లా అధికారులు స్పందించి స్థలం కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ఉన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

డోర్నకల్, జూన్ 23 : సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై గడ్డం ఉమ సూచించారు. సోమవారం డోర్నకల్ జడ్పీహెచ్ఎస్‌లో బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు, 100 డయల్ సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. గ్రామాల్లో బాల్య వివాహాలను అరికట్టడంలో విద్యార్థులు ముందుండాలన్నారు. సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, ఫోన్‌లో ఎవరైనా బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ అడిగితే ఎట్టి పరిస్థితుల్లో చెప్పొద్దన్నారు. ఫోన్‌లో గానీ, మెయిల్ ద్వారా వచ్చే వెబ్‌సైట్‌లను ఓపెన్ చేయొద్దని సూచించారు. మత్తుకు బానిసకావొద్దని, విద్యార్థులు 100 డయల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎస్ నాగవాణి, హెచ్ఎం నరసింహారావు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

పూర్వ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటుపై కపట ప్రేమ

నెల్లికుదురు, జూన్ 23 : రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో 10 పూర్వ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత్తం 12 జిల్లాల్లో 210 పాఠశాలలను మాత్రమే ఏర్పాటు చేయడం సరైందికాదని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేశ్ అన్నారు. టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు ఎడెల్లి యాకయ్య అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 42శాతానికి పైగా గిరిజనులున్న మహబూబాబాద్ జిల్లాలో ఒక్క పూర్వ ప్రాథమిక పాఠశాలకు అనుమతి ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఆర్థిక సంఘం సూచన మేరకు ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయుల కుటుంబాలకు, పెన్షనర్ల కుటుంబాలకు డీఏ వర్తించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంగ శ్రీనివాస్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ కొత్త వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు పద్మావతి, శ్రీరాం ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యతోనే సమాజం అభివృద్ధి

డోర్నకల్, జూన్ 23 : విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ డాక్టర్ ఎస్ నాగవాణి అన్నారు. సోమవారం డోర్నకల్ పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...చిన్న వయసులో పెండ్లి చేసుకొని ఉజ్వల భవిష్యత్‌ను కోల్పోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బండి నరసింహారావు, ఎస్సై గడ్డం ఉమ, ఉపాధ్యాయులు, అప్పిరెడ్డి, శంకర్, అమీనా, బిచ్చు, కమల, సమిత, శేషుకుమారి పాల్గొన్నారు.

కృషి విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్ బదిలీ

మహబూబాబాద్ రూరల్. జూన్ 23 : మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డాక్టర్ మాలతి బదిలీపై వ్యవసాయ కళాశాల వరంగల్‌కు అసోసియేట్ డీన్‌గా బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో కృషి విజ్ఞాన కేంద్రానికి చెందిన డాక్టర్ కిశోర్‌కు ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. కేవీకే మల్యాల హార్టికల్చర్ శాస్త్రవేత్త వరగంల్ కళాశాలకు బదిలీ కాగా, వరగంల్ వ్యవసాయ కళాశాల నుంచి మల్యాల హార్టికల్చర్ శాస్త్రవేత్తగా సుహాసిని బదిలీపై వచ్చారు.

బిల్లులు చెల్లించాలని పాఠశాల ఎదుట నిరసన

తొర్రూరు, జూన్ 23 : బిల్లులు చెల్లించాలని తొర్రూరు పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఎదుట సోమవారం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేశారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ కింద ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఉచిత విద్య అందించేందుకు గత ప్రభుత్వంలో చేపట్టిన స్కీం అమలులో జాప్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం ఎంపికైన పాఠశాలలకు ప్రభుత్వం బిల్లులు విడుదల చేయకపోవడంతో పాఠశాలలు విద్యార్థులను చేర్చుకునేందుకు నిరాకరిస్తున్నాయన్నారు. ఈ అంశంపై గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేయగా, పది రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్యకుమార్, ఆంజనేయులు, కిశోర్, రమేశ్, మహేందర్, అన్వేశ్, మధుకర్, నాగన్న, బాబు, రామచందర్ పాల్గొన్నారు..

ఘనంగా అంతర్జాతీయ ఒలింపిక్ డే

మహబూబాబాద్ రూరల్, జూన్ 23 : పట్టణంలో సోమవారం అంతర్జాతీయ ఒలింపిక్ డేను ఘనంగా నిర్వహించారు. స్థానిక జూనియర్ కళాశాల మైదానం నుంచి నెహ్రూసెంటర్‌కు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడల అధికారి జ్యోతి మాట్లాడుతూ.. చదువుతోపాటు క్రీడల్లో ప్రతిభ ఉన్న విద్యార్థులకు బంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో బాస్కెట్‌బాల్ కోచ్ కుమారస్వామి, రాంబాబు, ప్రసాద్, తైక్వాండో, కరాటే కోచ్‌లు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

డోర్నకల్ , జూన్ 23: చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందిన ఘటన ఉయ్యాలవాడ గ్రామంలో సోమవారం జరిగింది. ఏఎస్సై కోటేశ్వరావు కథనం ప్రకారం.. ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన రేగళ్ల ఎల్లయ్య (35) కుటుంబ కలహాలతో ఈ నెల 10న ఎలుకల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎం దవాఖాన, అక్కడి నుంచి హైదరాబాద్ నిమ్స్‌కు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. ఎల్లయ్య తల్లి నాగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

గార్ల, జూన్ 23 : పత్తి పంటలో యాజమాన్య పద్ధతులు పాటించాలని ఏవో రామారావు అన్నారు. సోమవారం పినిరెడ్డిగూడెంలో పత్తి పంట క్షేత్ర సందర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు రసాయన ఎరువులు వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువులు వాడాలని, అధికారుల సలహాలు, సూచనలు పాటించాలన్నారు.

సమ్మె విజయవంతం చేయాలి

గార్ల, జూన్ 23 : వచ్చే నెల 9న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను గ్రామ పంచాయతీ కార్మికులు విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి బండ్ల అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన సోమవారం గార్ల ఎంపీడీవో మంగమ్మకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్, శ్రీను, కోటేశ్వరి పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్ట్‌ల అందజేత

మహబూబాబాద్ రూరల్, జూన్ 23 : మండలంలోని రెడ్యాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సోమవారం స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో సంగీత దర్శకుడు చక్రి జయంతి పురస్కరించుకొని ఏక రూప టీ షర్ట్‌లు, టై బెల్ట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఉప్పలయ్య మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం స్ఫూర్తి ఎడ్యుకేషన్ వారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు టీ షర్ట్‌లను అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రామసహాయం శ్రీధర్‌రెడ్డి, శ్రీకాంత్, సత్యనారాయణ రజిత పాల్గొన్నారు.

వినతులు వెంటనే పరిష్కరించాలి

మహబూబాబాద్ రూరల్, జూన్ 23 : గ్రీవెన్స్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, సాధ్యమైన త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో ఆయన ప్రజల నుంచి నేరుగా వినతులను స్వీకరించారు. గూడూరు మండలం ఏపూరు గ్రామానికి చెందిన బానోత్ హతీరాం తన రెండు ఎకరాల భూమి ఉందని, దానికి పట్టదారు పాస్ పుస్తకం ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. కాగా, వివిధ శాఖలకు మొత్తం 106 వినతలు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు బియ్యం అందజేత

దంతాలపల్లి, జూన్ 23 : మండలంలోని దాట్ల గ్